# కల్యాణి

కల్యాణి నాకు చిన్నప్పటినుండీ తెలుసు. మా పక్క వీధిలోనే వాళ్ళిల్లు. మా మేడెక్కి చూస్తే వాళ్ళిల్లు కన్పిస్తుంది. వాళ్ళది చిన్న ఇల్లు కాని పెద్ద లోగిలి. వాళ్ళ నానమ్మ, వాళ్లమ్మ వాళ్ల అన్నయ్య వీళ్ళే ఇంట్లో సభ్యులు. స్వంత వ్యవసాయం ఉన్నందున ఇల్లు ఎప్పుడూ హడావిడిగానే కనిపించేది.




లోగిట్లో ఆవులు, గేదెలు, కాస్త ఎడంగా పందిట్లో ఎద్దులు, ఆ పైనే గడ్డి వాములు. ఒకరిద్దరు జీతగాళ్ళు. ఇటూ అటూ తిరుగుతూ ఇంటిల్లిపాదీ ఏదో ఒక పనిలో ఉన్నట్లే కనిపించే వాళ్ళు.

మా పిల్లలందరికీ వాళ్ళింట్లో ఆకర్షణ ఒక సపోటా చెట్టు, మరో రబ్బరు చెట్టు. ఈ చెట్లు మరెవ్వరిళ్ళలోనూ ఉండేవి కావు. రబ్బరు పాలు తీసి ఉడకబెట్టే రబ్బర్లు అవుతాయని అనుకొనేవాళ్ళం. కానీ ఆ ప్రయోగం చేయటానికి అవకాశం ఏనాడూ రాలేదు. చాటుమాటుగా ఒక రబ్బరు ఆకు తుంపినా, అందులోని ఒకటి రెండు చుక్కల పాల వల్ల వచ్చే లాభమేమీ కన్పించలేదు. కాకపోయినా ఆ చెట్లు చిన్న కాంపౌండ్ గోడకు లోపలగా ఉండేవి. మేమితవల నుండి గెంతి, గెంతి ఒక ఆకో, రెమ్మో కోయగలిగే వాళ్ళం. కల్యాణి వాళ్ళ నాన్న చూస్తే మాత్రం తిట్లు, శాపనార్థాలు. అంతే కాక కర్ర పుచ్చుకు తరిమేది. అసలు ఆమె చేతిలో ఎప్పుడూ కర్ర ఉండేది. ఇక సపోటా కాయల విషయానికి వస్తే పచ్చివైనా సరే కింద రాలినవి ఏరుకొనే వాళ్ళం. అవేకొరికి, వగరయి పారేసే వాళ్ళం. ఎప్పుడైనా స్కూలు నుండి వస్తూ మంచినీళ్ళ నెపంతో వాళ్ళింట్లోకి వెళ్ళాలని చూసేవాళ్ళం. "ఎన్ని మైళ్ళ నుండి వస్తున్నారు? ఇండ్లకు వెళ్ళి తాగలేరూ! దొంగ వేషాలు కాకపోతే" అని అరిచేది ముసలమ్మ.

కల్యాణి వాళ్ళమ్మ ఎప్పుడూ ఇల్లు దాటివచ్చేది కాదు. గుమ్మంలో కనిపిస్తే మాత్రం 'నువ్వే శకుంతల కూతురివి కదూ. మీ అమ్మ బాగుందా?' అని పలకరించేది. లేకపోతే 'ఏం చదువుతున్నావు? పరీక్షలా?' అంటూ ఏదో ఒక మాట అనేది.

కల్యాణి మా వయసు పిల్లే. కానీ మాతో ఏనాడూ కలిసేది కాదు. ఆడేది కాదు. నేనే ఒకసారి వాళ్ళమ్మ నడిగాను.

'కల్యాణి బడికి రాదెందుకు?'

'అది రాదులే' అని ముభావంగా చెప్పి లోపలికి వెళ్ళిపోయింది. ఆ పిల్ల కూడా లోపలినుంచి మమ్మల్ని తొంగి చూసేది కాని దగ్గరకు వచ్చేదికాదు.

మా మేడమీద సాయంకాలం జాజి పూలు కోసుకుంటూనో, స్నేహితురాం డ్రతో కబుర్లు చెబుతూనో, లేదా ఉట్టినే దిక్కులు చూస్తూనో ఉన్నప్పుడు నాకు కల్యాణి కనిపించేది. ఆవు దూడలను నిమురుతూ, కుక్కపిల్లతో ఆడుకొంటూ ఉండేది. ఒకోసారి మధ్యాహ్నం చెట్టుకింద ఒంటరిగా కూర్చుని కనిపించేది.

మా అమ్మను ఒకసారి అడిగాను. 'కల్యాణి స్కూలుకు రాదెందుకమ్మా?'

'కల్యాణి ఎవరే?'

'అదిగో ఆ సపోటా చెట్టుందే, వాళ్ళింటి అమ్మాయి'

'ఓహో రాధ కూతురా? అది చాలా దురదృష్టవంతురాలు. అది మూగది, చెవుడు, పైగా రూపురేఖలు అలాగే ఉన్నాయి'.

ఆ రోజుల్లో రూపురేఖల గురించి నాకేమంత తెలిసేదికాదు. మూగ కాబట్టి చదువుకోకపోవడం చాలా సహజమనిపించింది. కాని ఆడుకోవచ్చు గదా. సైగలతో ఎన్ని ఆటలైనా ఆడుకోవచ్చు. మా స్కూల్లో రామయ్య మూగవాడే కదా. ఎంత నవ్విస్తాడు మమ్మల్ని! ఎంత ఆడిస్తాడు! మాకు మంచినీళ్ళు తెచ్చిపెట్టడం, గంట కొట్టడం, ఏవో కాగితాలు, పుస్తకాలు తీసుకురావటం, తీసుకుపోవడం అన్నీ చేస్తుంటాడు. హెడ్మాస్టరుకు కావలసిన పనులన్నీ తనే చేస్తాడు. మేమెవరయినా స్కూలుకు వెళ్ళకపోతే ఇంటికి వచ్చి మమ్మల్ని వెంట తీసుకెళ్ళేవాడు.

ఎలిమెంటరీ స్కూలయి, హైస్కూలుకు వెళ్ళాక కల్యాణి గురించి అంత పట్టించుకోటం మానేశాను. అప్పుడప్పుడు వాళ్ళింటివైపు యథాలాపంగా చూస్తే కనిపిస్తూనే ఉండేది.

నేను ఇంటర్మీడియెట్‌లో ఉండగా మా అక్క పెళ్ళి కుదిరింది. చుట్టు పక్కల ఉన్న ఇళ్ళకు పెళ్ళి కార్డులు ఇవ్వాల్సిన పనినాకు అప్పజెప్పారు. అప్పుడే కల్యాణి వాళ్ళింటికి వెళ్ళాను. అప్పటికే ముసలమ్మ చనిపోయింది. కల్యాణి వాళ్ళమ్మ నాకు ఎదురయింది. నన్ను ఆప్యాయంగా లోపలికి తీసుకెళ్ళింది. చాప వేసింది.

పాతకాలం నాటి మిద్దెలు. గారతో కట్టిన ఇండ్లు. నేలకూడా సిమెంటుది కాదు. బండరాళ్ళు పరచి ఉన్నాయి. గోడలకు ఏవో రంగువెలసిన ఫొటోలు, పాత క్యాలెండర్లు అస్తవ్యస్తంగా వేలాడుతున్నాయి. అప్పుడు కల్యాణిని దగ్గరగా, స్పష్టంగా చూశాను.

ఒకవిధమైన వికృతరూపం తనది. పై పెదవి సగం లేదు. పళ్ళు బయటకు కనిపిస్తుంటాయి. ముక్కు నామమాత్రంగా ఉంది. పెద్దపెద్ద రంధ్రాలు. కళ్ళు మాత్రం పెద్దగా మిలమిలలాడుతున్నాయి.

వాళ్ళమ్మ మా అక్కడు కుదిరిన సంబంధం గురించి వివరాలు అడిగింది. చివరకు నిట్టూరుస్తూ 'శకుంతల అదృష్టవంతురాలు. ముత్యాల్లాంటి బిడ్డలు. చక్కటి చదువులు. నువ్వింకా పై చదువులు చదువుతావేమో కదూ! మొన్నటి పిల్లవు ఎంత త్వరగా ఎదిగిపోయావు. మా కల్యాణికి నీకూ ఒక ఏడాది తేడా ఉందేమో అంతే. కానీ దారి రాత చూడు'

'కల్యాణిని ఏదో ఒక స్కూల్లో చేర్పించి ఉండాల్సింది అత్తా. మనం కనుక్కోలేదు గాని మూగ పిల్లలకు స్కూళ్ళు ఎన్నో ఉన్నాయి' అన్నాను మెల్లగా.

'ఆ సంగతులెందుకులే అమ్మా. దాని రూపం చూశావు కదా. దాని వయసుకు తగిన తెలివి తేటలూ లేవు. అది పుట్టినప్పటినుండి ఇప్పటివరకు కడుపులో నిప్పు పెట్టుకొని తిరుగుతున్నట్టుంది. చిన్న పిల్లవు. ఇవన్నీ నీకేమర్థమవుతాయి. నేనెన్ని బాధలు పడ్డానో, దానిని కనుమరుగు కాకుండా ఎలా కాపాడుకొన్నానో ఆ భగవంతునికెరుక. అది పుట్టటం, ఇటు వాళ్ళ నాన్న ఎద్దు పొడిచి చావటం... పదిమంది అనే మాటలు... ఆ బాధలు... నరకమంటే నరకమే. ఏనాటి పాపమో మూటగట్టుకొన్నాను కనుక మోస్తున్నాను. ఇటువంటి పుటుకల వల్ల ఏం ప్రయోజనం? మనల్ని నానా యాతనలు పెట్టడంకాక ఆ పరమాత్ముని కింకేమయినా ఉద్దేశముందంటావా?"

నేనేం మాట్లడలేకపోయాను. అసలు ఆమె నాతో మాట్లాడటం లేదు. తనతో తనే మాట్లాడుకొంటున్నట్టుంది. 'వస్తానత్తా. ఇంకా ఎన్నో ఇండ్లకు వెళ్ళాలి. మీరందరూ తప్పకుండా పెళ్ళికి రండి' అంటూ ఇల్లంతా కలియజూచాను.

కల్యాణి నవ్వుతూ మల్లెపూలు తెచ్చి ఇచ్చింది. ఆ ఇకిలింపు చూడలేనంత వికృతంగా ఉంది.

'తీసుకోమ్మా. ఇందాకే పూలు కట్టి పెట్టాను' అంది కల్యాణి వాళ్ళమ్మ. 'ఇంట్లో పెట్టుకొనే వాళ్ళెవరూ లేరు. దేవుని పటానికి వేసుకోవటమే.'

నేను దండ కొంచెం తుంపి కల్యాణి జడలో పెట్టాను. తను వెంటనే లాగేసి ఒక్కొక్క పువ్వూ విడదీయసాగింది. ఏవో శబ్దాలు చేస్తూ ఆ పని చేస్తున్నంత సేపూ ఇకిలిస్తూనే ఉంది.

పెళ్ళి సందడి, ఆ తర్వాత పరీక్షలు. నాకింకేమీ పట్టలేదు. ఒకరోజు నేను మా ఫ్రెండు దగ్గరకు వెళ్ళి వచ్చేసరికి నాన్నగారి దగ్గర ఒకరిద్దరు కూర్చుని ఉండటం చూశాను. శివాలయం పూజారి, మరో వ్యక్తి కాషాయ బట్టల్లో సాధువులా ఉన్నాడు.

'ఆ బండరాయి ఎన్నాళ్ళగానో ఇక్కడ పడుంది. ఎవరూ దానిని పట్టించుకోలేదు. ఇప్పుడు దాని అవసరమేమొచ్చింది?' అంటున్నారు నాన్నగారు. నన్ను చూడగానే 'చిన్న పాపా, స్వామి వాళ్ళు వచ్చారు. కొంచెం పాలు పట్టుకురా అమ్మా' అన్నారు. నేను వంటింట్లోకి వెళ్ళాను. 'ఏమిటమ్మా బండరాయి అంటున్నారు?' అని అడిగాను. 'అదే లేనే మన గడ్డివాముల దగ్గర లేదూ. వేపచెట్టుకింద'

'ఓ అగుండా? ఇప్పుడేమిటట?'

'దానిలో ఏదో దైవాంశ ఉందంటున్నాడు పూజారి వెంట వచ్చిన సాధువు.' రెండు గ్లాసుల పాలు, అరటిపళ్ళు పళ్ళెంలో పెట్టి ఇచ్చింది అమ్మ.

నాకు నవ్వు వచ్చింది. ఈ స్వామి ఏదో బోల్తా కొట్టిస్తున్నాడు లేకపోతే ఆ బండారియి ఏమిటి, దైవాంశ ఏమిటి? దానికి ఒక షేపు అంటూ



## అనారోగ్యానికి హేతువులు

# కల్తీ పానీయాలు

వేసవి కాలం వచ్చిందంటే చాలు ప్రతి ఒక్కరూ వేసవి తాపాన్ని తగ్గించుకునేందుకు ఏదో ఒక రకమైన శీతల పానీయాలను సేవిస్తుంటారు. మన రాష్ట్రంలో అనేక చోట్ల కూల్‌డ్రింక్ షాపులు, పండ్లరసాల బండ్లు, చెరుకురసం అంగళ్ళలో శీతల పానీయాల్లో రసాయనాలు కలిపి ప్రజలను మోసం చేయడమే కాకుండా, వారి ఆరోగ్యం ముప్పుకు కారణమవుతున్నారు. వాటిని సేవించిన వారికి జీర్ణకోశ సంబంధమైన వ్యాధులు వస్తాయని వైద్యులు చెబుతున్నారు. ఇలాంటి కల్తీపానీయాలను సేవించినపుడు ప్రజలు జాగ్రత్తగా వుండాలని హెచ్చరిస్తున్నారు.

సన్నారీ తయారు చేసేపుడు వాడేటువంటి ఒక విధమైన మొక్కలు వేళ్ళతోపాటు ఆకర్షణీయమైన ఎరుపు రంగు వచ్చేందుకు విషపూరితమై రసాయన పదార్థాల్ని వాడుతున్నారు. ఈ పదార్థాన్ని అయోడిన్, పొటాషియం పర్మాంగనేట్ మిశ్రమాలతో తయారు చేస్తామని విక్రయ దారులు తెలియజేస్తున్నారు.

దీంతోపాటు అందులో చాక్రిన్ కలుపుతున్నారు. దాని వాడకం వల్ల వ్యాపారస్తుడు చక్కెర శాతం తక్కువ కలపాల్సి వస్తుంది. ఇటువంటి కల్తీ పానీయాన్ని సేవించిన కొద్ది సేపటికే నోటిలో తేమ శాతం తగ్గిపోయి దాహమేస్తుంది. తోపుడు బండ్లలో ఇలాంటి పానీయాలు తక్కువగా విక్రయిస్తుంటారు. ప్రస్తుతం మార్కెట్‌లో పైనాపిల్, ఆరెంజ్, మ్యాంగో తదితర పండ్ల వాసన కలిగిన ఎసెన్సులు దొరుకుతాయి. కూల్‌డ్రింక్ షాపుల్లో వీటిని విరివిగా వాడి ప్రజలను దగా చేస్తున్నారు. వీటిలో వాడే ఐస్ ముక్కలు తయారు చేసేందుకు పరిశుద్ధమైన నీటిని వాడడం లేదు. దీనికి తోడు పేరుగాంచిన కంపెనీల లేబుళ్ళు గల బాటిళ్ళతో నకిలీ పానీయాలు తయారు చేసి విక్రయిస్తున్నారు. దీనివల్ల చదువులేని అమాయక గ్రామీణ ప్రజలు సీసాలు చూసి శీతల పానీయాలు స్వీకరించి అనారోగ్య గ్రస్తులవుతున్నారు.

కనుక ముందుగా జాగ్రత్తపడి ఎటువంటి పానీయాలను పడితే వాటిని తాగకుండా ఇంటిలో తయారుచేసిన వాటిని లేదా కంపెనీ లేబుల్‌ను చూసి కానీ వాటిని కొని తాగడం మంచిది. లేకపోతే అనారోగ్యం మాత్రం ఖాయం.

—ముద్దా విజయలక్ష్మి

లేదు. గురుకు గురుకుగా కూర్చోటానికి కూడా వీలులేకుండా ఉంటుంది. దానిచుట్టూ మేము గెంతేవాళ్ళం. దాగుడుమూతలు ఆడేవాళ్ళం. దాని పైన ఉమ్మామో, దానిని తన్నామో, రాళ్ళతో కొట్టామో చెప్పేది కష్టం. దానిలో ఒక నెర్రి ఉండేది. దానిలో లోపలెక్కడో నీళ్ళున్నట్టు అనిపించేది. కాని మాకు ఎప్పుడూ కనిపించలేదు. అసలు మేమా రాతిని ప్రత్యేకంగా పట్టించుకోలేదు.

నేను వెళ్లేసరికి బయటి ఊరినుండి వచ్చిన స్వామి అంటున్నాడు. 'నిన్న అనుకోకుండా మీ గడ్డి వాములవైపు వెళ్ళామండి. ఈ రాయి కనిపించింది. చూడగానే స్వయంభు అని తెలిసిపోయింది.'

'ఎన్నేళ్ళుగా ఇదుందో మాకు తెలీదు. దానివల్ల మాకు ఏమి ప్రయోజనమూ లేదు. దాన్నిప్పుడు మీరు విగ్రహంగా చేస్తారా?' అని అడిగారు నాన్నగారు.

'అక్కే లేదండీ. అది విగ్రహానికి పనికిరాదు' అన్నాడు స్వామి.

'అసలది దేనికీ పనికి రాదు. దానిని అక్కడినుండి కదిలించే వీలులేక వదిలేశాం. ఇంతకూ ఏం చేద్దామంటారు?'

'మనం ఉన్న దానిని ఉన్నట్లుగానే స్వీకరించాలి. అది దైవ ప్రసాదం. చూడండి. నేను జ్యోతిశ్శాస్త్రం, ఖగోళ శాస్త్రం చదువుకొన్నవాడిని. ఇది మామూలు రాయికాదు. ఎన్నో వేల సంవత్సరాలుగా మన పూర్వీకులకు దారిచూపిన నక్షత్ర భాగమిది. దీనివిలువ అమూల్యం'.

'మరి అంత వికారంగా ఉందే?' అన్నాను నేను.

ఆయన అతి కాంతివంతమైన కళ్ళతో నన్ను చూసి నవ్వారు. 'పాపా, అది అలౌకిక సౌందర్యం. అత్యంత సుందరరూపంలో ఈశ్వరాంశ ఉన్నట్లే అతి వికృత రూపంలో కూడా ఈశ్వరాంశే ఉంటుంది. సానపెట్టని వజ్రంలాంటి సౌందర్యమది. మన విలువలతో అంచనా వేయకూడదు. మన అల్ప ప్రయోజనాలకు అది పనికిరాదు నిజమే కాని అతి అల్పమైనది కాదు. దానిని గుర్తించకపోవటమన్న దోషం మనిది కాని ఆ వస్తువుది కాదు'.

ఆ క్షణంలో వికృతంగా నవ్వుతున్న కల్యాణి గుర్తుకు వచ్చింది. తను అపురూపమైనదని గుర్తించలేకపోవటం మన లోపమేగాని తనది కాదు.

— డాక్టర్ జె.భాగ్యలక్ష్మి



టి.వి సంస్కృతి, పారిశ్రామికీకరణ పుణ్యమా అని వావి వరుసలు వివరాలుకూడా మనకు తెలియనంతటి నాగరీకులైపోయాం. పరిచయస్థులనుకూడా అప్పా, అత్తా, మామా అనే పిలుచుకునే సంస్కృతి అంకుల్, ఆంటీ, మిస్టర్, మేడమ్‌ల మర్యాదలతో పరాయిదైపోయింది. అలాంటి మన సంస్కృతికి సంస్కృతంలో పేర్లు ఇవిగో... కొన్ని వైదిక సమాజాలు మళ్ళీ ఈ పిలుపులను వెలికితీస్తున్నాయి.

పితరం— తండ్రి

పితామహం— తాత

ప్రపితామహం— ముత్తాత

మాతరం— తల్లి

పితామహీం— తల్లి అత్తగారు

ప్రపితామహీం— అత్తగారి అత్తగారు

సాపత్నీ మాతరం— సవతి తల్లి

మాతుఃపితామహం— తల్లికి తాత

మాతుఃప్రపితామహం— తల్లికి ముత్తాత

మాతామహీం— అమ్మమ్మ

మాతుః పితామహీం— అమ్మమ్మకు అత్త

ఆత్మపత్నీం— భార్య

సుతం— కుమారులు

భ్రాతరం— సోదరులు

సేకరణ: కృష్ణకిశోర్